www.samasamajam.in

# సమ సమాజం

ప్రశ్నించే అక్షరం... ప్రజలకోసం...

తెలుగు దిన పత్రిక

తెలంగాణ | మంగళ వారం, 06 డిసెంబర్ 2022 | ఎడిటర్ : గోసుకొండ పృధ్విరాజు | సంపుటి - 07, సంచిక-203 | పేజీలు - 4 వెల రూ. 5/-

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

## గుజరాత్‌లో ఓటేసిన ప్రధాని మోడీ



### అహ్మదాబాద్‌లోని స్కూల్లో ఓటేసిన ప్రధాని

**అహ్మదాబాద్, డిసెంబర్ 5 (సమ సమాజం):** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల రెండవ దశ ఎన్నికల్లో ప్రధాని మోడీ అహ్మదాబాద్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. గుజరాత్ రెండో దశ ఎన్నికలకు సోమవారం ఓటింగ్ జరుగుతోంది. అహ్మదాబాద్‌లోని రాణిప్‌లోని నిషాన్ పబ్లిక్ స్కూల్‌లో ప్రధాని మోదీ ఓటు వేశారు. దీనికి ముందు ప్రధాని 3లో

## డ్రగ్స్ కేసును రీ ఓపెన్ చేయాలి

డ్రగ్స్ దందాలో కెసిఆర్ కుటుంబానికి లింక్

లిక్కర్ కేసులో కవిత అరెస్ట్ కాకుండా డ్రామాలు

నిర్మల్ జిల్లాలో కొనసాగుతున్న బండి పాదయాత్ర



**నిర్మల్, డిసెంబర్ 5 (సమ సమాజం):** హైదరాబాద్, బెంగళూరు డ్రగ్స్ కేసును రీ ఓపెన్ చేయాల్సిందే-నని బీజేపీ తెలంగాణ చీఫ్ బండి సంజయ్ డిమాండ్ చేశారు. డ్రగ్స్ దందాలో కేసీఆర్ కుటుంబానికి 2లో



# ఫాంహౌస్ కేసు

## బిఎల్ సంతోష్,జగ్గుస్వామిలకు నోటీసులపై

## 13 వరకు హైకోర్టు స్టే పొడిగింపు



**హైదరాబాద్, డిసెంబర్ 5 (సమ సమాజం):** ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజింగ్) బీఎల్ సంతోష్ , కేరళ వైద్యుడు జగ్గు స్వామికి సిట్ ఇచ్చిన 41 సీఆర్పీసీ నోటీసులపై స్టే ఆర్డర్ ను తెలంగాణ హైకోర్టు డిసెంబరు 13 వరకు పొడిగించింది. సిట్ నోటీసులను సవాల్ చేస్తూ.. వాటిపై స్టే ఇవ్వాలని కోరుతూ వారిద్దరు దాఖలు చేసిన పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు విచారించింది. నోటీసులపై ఈనెల 13 వరకు స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అయితే బీఎల్ సంతోష్ కేసులో కౌంటర్ దాఖలుకు సమయం ఇవ్వాలని ఆయన తరపు న్యాయవాది కోరారు. దీంతో వారికి సమయం ఇచ్చేందుకు కోర్టు అంగీకరించింది. తదుపరి విచారణను ఈనెల 13కు వాయిదా వేసింది. అంతకుముందు, ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో బీజేపీ ముఖ్య నేత బీఎల్ సంతోష్ కు సిట్ నవంబరు 23న నోటీసులు జారీచేసింది. కానీ సంతోష్ విచారణకు రాలేదు. ఈ నోటీసులపై బీఎల్ సంతోష్ అప్పట్లో తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. నవంబరు 25న బీఎల్ సంతోష్ పిటిషన్ ను విచారించిన హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. సిట్ జారీ చేసిన నోటీసులపై స్టే విధించింది. డిసెంబరు 5 వరకు స్టే కొనసాగుతుందని కోర్టు ప్రకటించింది. ఈ తరుణంలో బీఎల్ సంతోష్ కు ఇచ్చిన స్టే ఆర్డర్ ను ఈనెల 13 వరకు హైకోర్టు పొడిగించింది.

# మెట్ల బావి

## పునరుద్ధరణ అద్భుతమన్న కెటిఆర్

హైదరాబాద్‌కు యునెస్కో గుర్తింపునకు కృషి

**హైదరాబాద్, డిసెంబర్ 5 (సమ సమాజం):** హైదరాబాద్‌కు యునెస్కో గుర్తింపు తీసుకొస్తమని మంత్రికెటిఆర్ తెలిపారు. పురాతన ఆస్తులను పునరుద్ధరించడం ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నామన్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో ఉన్నపురాతన కట్టడాలను రక్షించే చర్యలు చేపడతామని అన్నారు. సికింద్రాబాద్ బన్సీలాల్ పేటలోని మెట్ల బావిని మంత్రి తసలానితో కలసి పునరుద్ధరించడం సంతోషంగా ఉందని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఈ నేపథ్యంలో మెట్ల బావి సందర్శనను కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం మెట్ల బావి శుభ్రం చెయ్యడానికి పని చేసిన సిబ్బందిని ఆయన అభినందించి.. సర్టిఫికెట్లు అందించారు. గత 13 నెలలుగా 3లో



## ఓటేసిన మోడీ తల్లి, సోదరుడు

**అహ్మదాబాద్, డిసెంబర్ 5 (సమ సమాజం):** ప్రధాని నరేంద్ర మోడీ తల్లి హీరాబెన్ మోడీ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. గాంధీనగర్‌లోని రేసాన్ ప్రైమరీ స్కూల్‌లో ఆమె ఓటు వేశారు. 99 ఏళ్లున్న హీరాబెన్ మోడీ.. వీల్‌ఛైర్‌లో పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటేసి యువతకు స్ఫూర్తిగా నిలిచారు. ఆమెతో పాటుగా అహ్మదాబాద్‌లో ప్రధాని సోదరుడు సోమభాయ్ కూడా తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఇక మోడీ అహ్మదాబాద్‌లోని రాణిప్ ప్రాంతంలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు . కాలినడక పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఆయన క్యూలైన్‌లో నిల్చుని ఓటేశారు.



## కవితకు స్పెషల్ ట్రీట్‌మెంట్‌లో ఆంతర్యం



ఇంటి వద్దకే సిబిఐని రమ్మంటే విచారిస్తారా

టిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి

మండిపడ్డ కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

రైతురుణమాఫీ తక్షణం చేయాలని డిమాండ్

**జగగిత్యాల, డిసెంబర్ 5 (సమ సమాజం):** టిఆర్ఎస్ నేత, కెసిఆర్ తనయ కవితకు సీబీఐ నోటీసులు అందడంపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఘాటుగగా స్పందించారు. సోనియా, రాహుల్ గాంధీని సిబిఐ ఆఫీస్‌కి పిలిచి విచారించిన అధికారులు... ఎమ్మెల్సీ కవిత విషయంలో ఎందుకలా వ్యవహరించడం లేదని నిలదీశారు. బీజేపీ, టీఆర్ఎస్ రెండు ఒకటేనని తేలిపోయిందని చెప్పారు.. ఎమ్మెల్సీ రమణను కార్యాలయానికి పిలిచి విచారించిన అధికారులు.. ఎమ్మెల్సీ కవిత తన ఇంటికి వచ్చి వివరణ తీసుకోమని చెప్పడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రమణ, కవిత ఇద్దరూ ఒకే పార్టీ అయినప్పుడు విచారణలో వ్యత్యాసం ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతరులకు ఒక న్యాయం, ముఖ్యమంత్రి కూతురుకి ఇంకో న్యాయమా అని ప్రశ్నించారు. రైతుల సమస్యల పరిష్కారం కోసమే కాంగ్రెస్ 3లో



## మర్రి శశిధర్ రెడ్డికి మాణిగం ఠాకూర్ నోటీసులు

క్షమాపణలు చెప్పాలని డిమాండ్

**హైదరాబాద్, డిసెంబర్ 5 (సమ సమాజం)** మాజీ మంత్రి, బీజేపీ లీడర్ మర్రి శశిధర్ రెడ్డికి కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్కం ఠాగూర్ లీగల్ నోటీసులు పంపారు. ఇటీవల ఆయన చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని అందులో స్పష్టం చేశారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మర్రి శశిధర్ రెడ్డి ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. అనంతరం ఆయన కాంగ్రెస్ పార్టీపై కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీకి క్యాన్సర్ సోకిందని, అది నయం చేయలేని స్థితికి చేరుకుందని మర్రి శశిధర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. మాణిక్కం ఠాగూర్... రేవంత్ రెడ్డికి ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నారంటూ ఆరోపించారు. తనపై మర్రి శశిధర్ నిరాధారమైన ఆరోపణలు చేయడంపై స్పందించిన మాణిక్కం ఠాగూర్ లీగల్ నోటీసు ఇచ్చారు.

## రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ధర్నాలు

రైతాంగ సమస్యలపై కదిలిన శ్రేణులు

పిసిసి చీఫ్ రేవంత్ పిలుపుతో కలెక్టరేట్ల ముట్టడి



**హైదరాబాద్, డిసెంబర్ 5 (సమ సమాజం):** రైతుల సమస్యలు, ధరణికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ఆందోళనలకు దిగింది. పలు జిల్లాల్లో కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాకలు దిగారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరసనకు దిగారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు పాల్గొన్నారు. రగుడు నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేశారు. పాదయాత్రతో కలెక్టరేట్ లోకి వెళ్లేందుకు యత్నించడంతో.. పోలీసులు వారికి అడ్డుకునే ప్రయత్నం చేశారు. బారికేడ్లు అడ్డుపెట్టి నిరసనకారుల్ని అడ్డుకున్నారు. దీంతో పోలీసుల తీరుపై కాంగ్రెస్ శ్రేణులు 3లో

# సంపాదకీయం

## ప్రజా సమస్యలు పార్లమెంటు చర్చించేనా !

పార్లమెంట్ శీతాకా సమావేశాలు బుధవారం నుంచి జరగబోతున్నాయి. అనేకానేక సమస్యలు దేశంలో ఉన్నాయి. వీటిని ఎలా ప్రస్తావిస్తారన్నది ముఖ్యం. విపక్షాలకు సమస్యలపై ర్చించే అవకాశం ఉంటుందా... ఉండదా అన్నది చూడాలి. గతంలో మాదిరిగానే వాకౌట్లు, సస్పెనషన్లతోనే సరిపుచ్చుతారా అన్నది కూడా చూడాలి. ఇకపోతే మత మార్పిడుల నిరోధక చట్టాన్ని తీసుకుని వస్తామని సుప్రీం కోర్టుకు కేంద్రం తెలిపింది. దీనిపై సమగ్రంగా చర్చించాల్సి ఉంది. ఇకపోతే 124 ఎ సెక్షన్ తొలగింపుపైనా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. దీనికితోడు అనేకానేక సమస్యలు దేశం ముందున్నాయి. వీటిని ప్రభుత్వం ఎలా స్పందిస్తుందన్నది ముఖ్యం. ఇకపోతే దేశంలో ఇడి, ఐటి దాడుల పైనా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుని దాడులు సాగుతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. వీటన్నింటిని కేంద్రం ఎలా స్వీకరి స్తుందన్నది చూడాలి. రాజద్రోహం సెక్షన్ ఎత్తేయాలన్న డిమాండ్ బలంగా ఉంది. గతంలో చీఫ్ జస్టిస్‌గా ఉన్న జస్టిస్ ఎన్‌వి రమణ బ్రిటిష్ కాలం నాటి ఈ చ ట్టాన్ని కొనసాగించడంపై అభ్యంతరం చెప్పారు. అయితే దీనిని కొనసాగించే విషయంపై పునరాలోచి స్తున్నామని, అందుకు తమకు సమయం కావాలని కేంద్రం చేసిన అభ్యర్థనను సుప్రీంకోర్టు అంగీకరించింది. అయితే ఈలోపు రాజద్రోహం సెక్షన్ 124(ఏ) కింద కొత్త కేసులేవీ పెట్టకూడదనే సూచనను పరిగణనలోకి తీసుకోవాలని కోరింది. అలాగే... ఇప్పటికే ఈ సెక్షన్ కింద అరెస్టయిన వారి హక్కులను కాపాడేందుకు మార్గదర్శక సూత్రాలను రూపొందించే విషయాన్ని కూడా పరిశీలించాలని పేర్కొంది. రాజద్రోహానికి సంబంధించి పెండింగ్ కేసులు, భవిష్యత్ లో పెట్టబోయే కేసుల విషయంలో ఏం చేస్తారో చెప్పాలని అప్పుడే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ ఆదేశించారు. 2014-19 మధ్య రాజద్రోహం సెక్షన్ కింద దేశవ్యాప్తంగా 326 కేసులు నమోదైనట్టు గణాంకాలు చెబుతున్నాయి. వీటిలో 6 కేసుల్లోనే శిక్షలు పడ్డాయి. ఇప్పుడు ఈ సెక్షన్‌ను ఉపసంహరించుకునే క్రమంలో దీనికింద శిక్షకు గురైనవారిని ఏ విధంగా రక్షిస్తారన్నది కూడా ముఖ్యం. దీనిపై పార్లమెంట్ ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇదిలావుంటే ఇటీవల ప్రజాందోళనలో పాల్గొన్న వారిపై రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రంతో పాటు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు తమను విమర్శించే వారిపై కేసులు పెట్టడం ఫ్యాషన్‌గా మారింది. ప్రజాస్వామ్యంలో నియంతలు అధికారంలోకి వచ్చినప్పుడల్లా సెక్షన్ 124ఏ మరింతగా దుర్వినియోగం అవుతూనే ఉంది. నిరంకుశ పోకడలకు ఎప్పుడో ఒకప్పుడు బ్రేక్ వేయాల్సిందే. 124 ఎ ప్రకారం ప్రభుత్వాల అరాచకాలకు, వాటికి వత్తాసు పలుకుతున్న అధికారులకు కత్తెర వేయాల్సి ఉంది.ప్రజలు అధికారం ఇచ్చేది ఇష్టారాజ్యంగా వ్యవహరిం చడానికి కాదని ప్రభుత్వాలను నడుపుతున్న పార్టీల నేతలు గుర్తించడం లేదు. ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కుతున్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రులు కేసీఆర్, జగన్ రెడ్డి,మమతా బెనర్జీలు ఇప్పటికే ప్రజల్లో పలుచనైపోయారు. జాతీయస్థాయిలో బీజేపీని ఎదిరించడం కోసం ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు చేస్తానని చెప్పి వివిధ రాష్ట్రాలు తిరిగి వచ్చిన కేసీఆర్ ఇలాగే నియంతృత్వ ధోరణలు, కుటుంబ పాలనకు ప్రాధాన్యం ఇస్తే ప్రజలు అంగీకరిం చరని గుర్తించడం లేదు. కుయుక్తులతో, రాజకీయ వ్యూహాలతో రాజ్యాలు ఏలడం మానాలి. ప్రజలకు ఏది అవసరమో అది చేయాలి. ప్రజలు ఆందోళన చేయడం అన్నది వారి హక్కు. సమస్యలపై ప్రభుత్వాలను నిలదీయడం కూడా హక్కుగా గుర్తించాలి. పాలనా పగ్గాలు చేపట్టింది ప్రజలను అణచివేయడానికి కాదని పాలకులు గుర్తించాలి. అణచివేత హద్దులు మీరినప్పుడు ప్రతిఘటన తప్పదు. అధికారంలోకి రాగానే ప్రజాధనాన్ని సొంత ఆస్తిలాగా కరిగించి వేస్తున్న నేతలు ఉన్నంత కాలం దేశం బాగుపడదు. ఎంతటి బలమైన నాయకుడికైనా

పరిస్థితులు ఎప్పుడూ అనుకూలంగా ఉండవు. చట్టాలు, నిబంధనలతో నిమిత్తం లేకుండా పైనుంచి వచ్చే ఆదేశాలను శిరసావహిస్తూ కేసులు పెడుతున్న పోలీసు అధికారులు సైతం ఆలోచన చేయాలి. వలసవాద ప్రభుత్వం పోయినా నయా వలసవాదులు ఇక మితిమీరి వ్యవహరించకుండా ప్రజలే చైతన్యం కావాలి. ప్రజాస్వామ్యంలో వ్యక్తి ఆరాధన చొరబడినప్పుడు అది నియంతృత్వ పాలనకు దారితీస్తుందని అంబేద్కర్ ఎప్పుడో హెచ్చరిం చారు. ఇందిరాగాంధీ హయాంలో వ్యక్తిపూజ పరాకాష్ఠకు చేరింది. ఫలితంగా దేశ ప్రజలు ఎమర్జెన్సీ చీకటి రోజులను అనుభవించారు. ఆ తర్వాత ఇన్నాళ్లకు కేంద్రంలో మళ్లీ వ్యక్తి ఆరాధన పెరిగిపోయింది. భారతీయ జనతాపార్టీని ప్రధాని నరేంద్ర మోదీ తనజేబు సంస్థగా మార్చేసుకున్నారు. ఆయన చెప్పినట్లు గానే ఇప్పుడు పార్టీ, ప్రభుత్వం నడుస్తోంది. అధికారాలన్నీ మోదీ వద్ద కేంద్రీకృతం కావడంతో మంత్రులు డమ్మీగా మారిపోయారు. తెలుగు రాష్ట్రాలలో కూడా ఇదే పరిస్థితి నెలకొని ఉంది. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తమను తాము నియంతలుగా భావించుకుంటున్నారు. ఈ ఇద్దరు ముఖ్యమంత్రులూ తమ మనసులో ఏమనుకుంటే అదే ప్రభుత్వ నిర్ణయం అయిపోతోంది. మంత్రులు, ఇతర వ్యవస్థలు నిమిత్తమాత్రంగా మిగిలిపోతున్నాయి. బెంగాల్లో మమతా బెనర్జీ వ్యవహారాం కూడా ఇలాగే ఉంది. తాము గెలిచాం కనుక చెప్పిదే వేదం..చేసిందే చట్టం అన్న రీతిలో ప్రాంతీయ పార్టీల నేతలు నడుచుకుంటున్నారు. వారిని కాలదన్నేలా మోడీ కూడా అంతకుమించి అన్న రీతిలో ఉన్నారు. ప్రజలు తమకు అధికారం అప్పగించారు కనుక తాము ఏం చేసినా చెల్లుబాటు అవు తుందని ప్రధాని మోడీ సహా కేసీఆర్, జగన్ మమతా బెనర్జీలు నమ్ముతున్నారు. తమ నిర్ణయాలను, విధానాలను విమర్శించే వారిపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. ఈ విషయంలో ఎపి సిఎం జగన్‌కు సాటి వచ్చే వారు లేరు. పోలీసు వ్యవస్థను తన గుప్పిట్లో పెట్టుకుని తమను విమర్శించే వారిని కేసుల్లో ఇరికిస్తున్నారు. ప్రత్యర్థులను జైలుకు పంపడానికి వెనకాడడం లేదు. ఇలా నిరంకుశ విధానాలపైనా మరోమారు చర్చ సాగాలి. అందుకు పార్లమెంట్ సరైన వేదికగా గుర్తించాలి.

పృధ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి

ద్రౌపది ముర్ముకు దర్శనం కల్పించి ప్రసాదాలు అందచేత



**తిరుమల, డిసెంబర్ 5 (సమ సమాజం):** రెండ్రోజుల ఏపీ పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో రాష్ట్రపతికి వేదపండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. రాష్ట్రపతి వెంట టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఏపీ మంత్రి రోజా తదితరులు ఉన్నారు. అనంతరం రాష్ట్రపతి తిరుపతిలోని పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని విద్యార్థులతో భేటీ కావడానికి బయలుదేరి వెళ్లారు. తిరుపతిలో కార్యక్రమాలు ముగిసిన తరువాత ఢిల్లీకి బయలుదేరుతారు. మరోవైపు తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. స్వామివారి సర్వదర్శనానికి 24 గంటల సమయం పడుతోంది. 14 కంపార్ట్ మెంట్లలో భక్తులు స్వామి వారి దర్శనానికి ఎదురు చూస్తున్నారు. ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది. టైం స్లాట్ దర్శనానికి 4 గంటల సమయం పడుతోందని టీటీడీ అధికారులు తెలిపారు. నిన్న తిరుమల శ్రీవారిని 80 వేల మంది దర్శించుకున్నారు. స్వామివారిని 32,967 మంది భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి హుండీ ఆదాయం 4 కోట్ల 7లక్షలు వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# లిక్కర్ స్కామ్ ఛార్జ్‌షీటులో నా పేరు లేదు

- నేటి విచారణకు హాజరు కావడం లేదు
- ముందస్తు కార్యక్రమాల షెడ్యూల్‌తో బిజీగా ఉన్నా
- 11, 12, 14, 15 తేదీల్లో అందుబాటులో ఉంటా
- సిబిఐ అధికారికి మరో లేఖ రాసిన ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, డిసెంబర్ 5 (సమ సమాజం):** ఢిల్లీ లిక్కర్ స్కాంలో నోటీసులు అందుకున్న టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రేపు మంగళవారం విచారణకు రాలేనని స్పష్టం చేశారు. ఈ మేరకు సీబీఐ అధికారి రాఘవేంద్ర వత్సకు లేఖ రాశారు. ముందే ఖరారైన కార్యక్రమాలు ఉండటంతో నేటివిచారణకు రాలేనని అందులో స్పష్టం చేశారు. ఈ నెల 11, 12, 14, 15 తేదీల్లో అందుబాటులో ఉంటానని తెలిపారు. తాను ఎఫ్ఐఆర్ కాపీని అడిగితే వెబ్‌సైట్ లో 3లో

## ధరణిపై అడ్డగోలుగా మాట్లాడడం సరికాదు

భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం

పోర్టల్ గురించి తెలియకుండా వాగుతున్నారు

మండిపడ్డ మంత్రి హరీష్ రావు

మంత్రి హరీష్ రావుకు జిల్లాలో నిరసన సెగ



హైదరాబాద్, డిసెంబర్ 5 (సమ సమాజం): 3లో

# జి-20 లోగోలో కమలం గుర్తు ఎలా వాడుతారు?


కేంద్రాన్ని నిలదీసిన బెంగగాల్ సిఎం మమతా బెనర్జీ



**న్యూఢిల్లీ, డిసెంబర్ 5 (సమ సమాజం):** జి-20 సమ్మిట్‌లో కమలం పువ్వుగుర్తును వాడడంపై బెంగాల్ సిఎం మమతా బెనర్జీ అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో జీ20 అఖిలపక్ష సమావేశం జరగబోతుంది. ఆ సమావేశానికి హాజరుఅయ్యేముందు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మీడియాతో మాట్లాడుతూ, జీ20 సమ్మిట్, గుజరాత్ ఎన్నికల గురించి సంచలన వాఖ్యలు చేశారు. ఎలక్షన్ 3లో

# ఎగ్జిబిషన్ ప్రవేశ రుసుం 40కి పెంపు

నష్టాలే కారణమంటున్న సొసైటీ



**హైదరాబాద్, డిసెంబర్ 5 (సమ సమాజం):** అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన నుమాయిష్ జనవరిలో మొదలు కానున్నది. ఈ ఎగ్జిబిషన్ ప్రవేశ రుసుమును రూ. 40కి పెంచనున్నారు. ఎగ్జిబిషన్ సొసైటీ టిక్కెట్‌పై రూ. 10 పెంచాలని తాజాగా నిర్ణయం తీసుకుంది. కొవిడ్-19 మహమ్మారి కాలంలో నష్టాలు వచ్చాయని అధికారులు చెబుతున్నారు. కొవిడ్19 కారణంగా 2021 లో ఎగ్జిబిషన్ నిర్వహించనేలేదు. 2022లో ప్రారంభించినప్పటికీ కొవిడ్19 నియంత్రణల కారణంగా తర్వాత దానిని సస్పెండ్ చేసేశారని తెలిపారు. ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్, జమ్మూ అండ్ కశ్మీర్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ తదితర ఇతర రాష్ట్రాలకు దాదాపు 1200 స్టాల్స్ కేటాయించారు. బాగా చీకటి పడే వరకు జరిగే ఎగ్జిబిషన్ నిర్వహణకు టైమ్ రిలాక్సేషన్ విషయంలో పోలీసులు సహకరించాలని కూడా ఎగ్జిబిషన్ సొసైటీ కోరిందని తెలిపారు. టెలికామ్ కంపెనీలు వైఫీ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, కొత్త తాత్కాలిక పోర్టబుల్ టవర్లను కూడా ఏర్పాటుచేయాలని కోరారు. హైదరాబాద్‌లో ఎగ్జిబిషన్ అనేది చాలా కాలం నుంచి జరుగుతోంది. ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ వారి ఎకనామిక్ కమిటీ ఆలోచన మేరకు 1938లో 'నుమాయిష్ మొదలెట్టారు.



# పాయాత్రకు అనుమతి ఇవ్వండి

హైకోర్టులో తీన్మార్ మల్లన్న పిటిషన్

**హైదరాబాద్, డిసెంబర్ 5 (సమ సమాజం):** తన పాదయాత్ర కు అనుమతి ఇవ్వాలని కోరుతూ తీన్మార్ మల్లన్న అలియాస్ చింత పండు నవీన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పోడు భూముల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత నెల 26వ తేదీన పాదయాత్ర చేపట్టగా.. పాదయాత్రకు అనుమతి లేదని పోలీసులు పాదయాత్ర నిలిపేశారు. దీంతో తన పాదయాత్ర అనుమతి ఇవ్వాలని కోరుతూ తీన్మార్ మల్లన్న హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేయగా.. హైకోర్టు విచారణ చేపట్టింది. పాదయాత్ర రూట్ మ్యాప్, ఎంత మంది పాదయాత్ర లో పాల్గొననున్నారనే వివరాలు సమర్పించాలని పిటిషనర్ కు హైకోర్టు ఆదేశించింది.˘దుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది.

# బండి సంజయ్ పాదయాత్ర ముగింపు

రాష్ట్రానికి రానున్న బిజెపి చీఫ్ నడ్డా



**హైదరాబాద్, డిసెంబర్ 5 (సమ సమాజం):** తెలంగాణపై ఫోకస్ పెట్టిన బిజెపి ఇప్పటికే అనేక కార్యక్రమాలను చేపట్టింది. ఆందోళనా కార్యక్రమాలకు తోడు బండి సంజయ్ యాత్ర కొనసాగుతోంది. ఇప్పటికే బీజేపీ అధిష్టానం రాష్ట్రంపై ఫోకస్ పెట్టింది. ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో కమలం పార్టీ గ్రౌండ్ వర్క్ నెమ్మదిగా పెంచుతోంది. ఈనేపథ్యంలో డిసెంబరు 16న రాష్ట్రానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రానున్నారు. బండి సంజయ్ పాదయాత్ర ముగింపు సభలో నడ్డా పాల్గొననున్నారు. రాష్ట్ర బీజేపీ నాయకులు నడ్డా అపాయింట్మెంట్ కోరడంతో.. 16న ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు రాష్ట్రంలోని జిల్లాల బీజేపీ నేతలతో బండి సంజయ్ వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదిలాబాద్ జిల్లా నేతలతో సమావేశం అయ్యారు. మంగళవారం నిజామాబాద్, బుధవారం ఆసిఫాబాద్, కామారెడ్డి జిల్లాల నేతలతో సంజయ్ భేటీ కానున్నారు. పాదయాత్ర శిబిరంలోనే.. ముఖ్యనేతలతో వరుసగా సమీక్షలు నిర్వహించి పార్టీ బలోపేతం, నియోజకవర్గాల్లో పార్టీ సంస్థాగత నిర్మాణం, వచ్చే ఎన్నికలు ఎదుర్కోవడంపై దిశానిర్దేశర చేయనున్నారు. ఇప్పటికే నిర్మల్, మంచిర్యాల జిల్లాల నేతలతో బండి సంజయ్ సమావేశం నిర్వహించారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పార్టీ ముఖ్యనేతలకు చెప్పారు. పాదయాత్ర లేట్ అవుతుండటంతో అన్ని నియోజకవర్గాలను కవర్ చేసేలా.. జనవరి నుంచి బండి సంజయ్ బస్సు యాత్రకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

# కేసుల చుట్టూ తిరగడంతోనే గంగులకు సరిపోదు




కవితను విచారించడంలో మినహాయింపులు తగవు • కాంగ్రెస్ ధర్నాలో మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్, డిసెంబర్ 5 (సమ సమాజం):** ఈడీ, సీబీఐ చుట్టూ తిరుగుతున్న మంత్రి గంగుల ప్రజల సమస్యలను ఏం పట్టించుకుంటారని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. కవితను విచారించడంలో ఉదాసీనత ఎందుకని అన్నారు. మంత్రులు, టిఆర్ఎస్ నేతలు అవినీతిలో మునిగి తేలుతున్నారని మండిపడ్డారు. ధరణి పోర్టల్ లో పేరుకుపోయిన 30 లక్షల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వయంగా మంత్రే ధరణి కేసులో కోర్టు వరకు పోవాల్సి వచ్చిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్ ను రద్దుచేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ వద్ద నిర్వహించిన రైతు పోరు ధర్నాలో పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 10 కిలోలు కట్ చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించి బీజేపీ, టీఆర్ఎస్ నేతలు కొట్టుకుంటున్నారని మండిపడ్డారు. ' సీబీఐ విచారణ కవిత ఇంటికి వచ్చి చేస్తారా? సోనియా అయితే ఆఫీస్ కి వెళ్లలేదా.. ? ఇదెక్కడి న్యాయం ? వెస్ట్ బెంగాల్ మాదిరిగా బీజేపీ, టీఆర్ఎస్ డ్రామాలు ఆడుతున్నారు. రైతులు తిరుగుబాటు చేసే రోజు వస్తదని పొన్నం కామెంట్స్ చేశారు.

## రైతు ఆత్మహత్యకు ప్రభుత్వానిదే బాధ్యత

బాధతో రేవంత్ ట్వీట్

**హైదరాబాద్, డిసెంబర్ 5 (సమ సమాజం):** కామారెడ్డి జిల్లాలో సెల్ టవర్ ఎక్కి ఉరి వేసుకున్న రైతు చావుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఘటనపై ఆవేదన వ్యక్తం చేస్తూ ట్వీట్ చేసిన రేవంత్ రెడ్డి.. సెల్ టవర్ ఎక్కి ఉరేసుకుంటున్న రైతును కాపాడేందుకు సమయం ఉన్నా.. ప్రభుత్వ యంత్రాంగం స్పందించలేదని మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని భరించలేక ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని అలాగే రైతు పిల్లల చదువుల బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఒకవైపు డాడీ? డాడీ అని పసిబిడ్డల రోదన? మరో వైపు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని భరించలేక సెల్ టవర్ పై ఉరికొయ్యకు వేలాడిన రైతు... రైతును కాపాడేందుకు సమయం ఉన్నా స్పందించని యంత్రాంగం... కేసీఆర్ పాలనలో మొద్దుబారి? బండరాయిగా మారిన వ్యవస్థల దుర్మార్గానికి నిదర్శనం ఇది..' అని రేవంత్ రెడ్డి ట్విట్టర్ లో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# డ్రగ్స్ కేసును రీ ఓపెన్ చేయాలి

(మొదటి పేజి తరువాయి) లింకు ఉందని ఆరోపించారు. సీబీఐ విచారణకు పోతే అరెస్ట్ చేస్తారని కేసీఆర్ బిడ్డకు భయం పట్టుకుందని.. అందుకే విచారణకు వెళ్లకుండా కొత్త డ్రామాలకు కేసీఆర్ స్కెచ్ వేస్తున్నారని వ్యాఖ్యానించారు. కవితను అరెస్టు చేస్తే తెలంగాణ బిడ్డను అరెస్టు చేసినట్టుగా తెలంగాణ సెంటిమెంటును రెచ్చగొట్టే ప్రయత్నం చేయాలని కేసీఆర్ చూస్తున్నారని కూడా బండి ఆరోపించారు. లిక్కర్ దందాలో కేసీఆర్ బిడ్డ జైలుకు వెళ్లడం ఖాయం. దమ్ముంటే.. లిక్కర్ దందాలో విచారణకు హాజరై, తమ నిజాయితీ ఏంటో నిరూపించుకోవాలని బండి సంజయ్ ఆరోపణలు చేశారు. నిర్మల్ జిల్లాలో కొనసాగుతున్న పాదయాత్రలో భాగంగా ప్రజలను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని కూల్చాలంటే 57 మంది ఎమ్మెల్యేలు కావాలి. బీజేపీకి ఉన్నది ముగ్గురు ఎమ్మెల్యేలే... అదెలా సాధ్యం 37 మంది ఎమ్మెల్యేలను తీసుకుని ప్రతిపక్షాలను, ప్రజాస్వామ్యాన్ని కూల్చింది కేసీఆరే అని ఆయన మండిపడ్డారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ...నీ అవినీతి, కబ్జాల చిట్టా మా దగ్గర ఉంది... ఇష్టానుసారంగా మాట్లాడితే అంతు చూస్తాం. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ఆయన అల్లుడి కబ్జాలకు అంతే లేదు. మంత్రి పై విచారణ జరపాల్సిందేనని కామెంట్ చేశారు. చలాన్ల పేరుతో నిర్మల్ పోలీసులు రోజుకు లక్ష రూపాయలు వసూలు చేయాలట. 11 ఏళ్లుగా ఇక్కడి డీఎస్పీ తిష్టవేసి కిందస్థాయి సిబ్బందిపై వేధింపులకు గురిచేస్తున్నడు. నిర్మల్ పై ప్రత్యేక దృష్టి పెట్టి, నిర్మల్ సంగతేంటో... నేనే చూస్తానని పేర్కొన్నారు.

# ధరణిపై అడ్డగోలుగా మాట్లాడడం సరికాదు



(రెండవ పేజీ తరువాయి) ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్‌పై అడ్డగోలు మాట్లాడటం సరికాదని ఆర్థిక మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆ పోర్టల్ గురించి తెలుసుకోకుండా కొంత మంది మూర్ఖులు ఏదేదో వాగుతున్నారని మండిపడ్డారు. రూపాయి లంచం లేకుండా పట్టా పాస్ పుస్తకాలు ఇంటికి వస్తున్నాయి. త్వరలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ధరణితో అవినీతి తగ్గింది. పారదర్శకత పెరిగింది. వేగవంతమైన పాలన అందుతుందని మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల అధికారులు కూడా ధరణి పోర్టల్‌ను చూసి చాలా నేర్చుకున్నారని తెలిపారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పాటైన డోంగ్లి మండలాన్ని ఆర్థిక మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. మండల కార్యాలయం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. డోంగ్లి మండలం ఏర్పాటు ఎన్నో ఏళ్ల కల. ఆ కలను నిజం చేసింది సీఎం కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. కొత్త జిల్లాలు, మండలాలు, పంచాయతీలు ఏర్పాటు చేసుకున్నాం. తెలంగాణ ఏర్పాటుకు ముందు ఉన్న 466 మండలాలను 612 కు పెంచామన్నారు. టీడీపీ పోయి, కాంగ్రెస్ వచ్చింది. నీళ్ళ బాధ పోలేదు. టీఆర్ఎస్ వచ్చాకే నీళ్ళ బాధలు పోయాయని మంత్రి గుర్తు చేశారు. మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన నీళు ళ ప్రతి ఇంటికి ఇచ్చి దేశానికి ఆదర్శంగా నిలిచామన్నారు. హర్ ఘర్ కో జల్ పేరిట దేశం మొత్తం అమలు చేస్తున్నారు. చెరువులు బాగు చేసుకున్నాం. మిషన్ కాకతీయ కాపీ కొట్టి అమృత్ సరోవర్ అన్నారు. రైతు బంధు కాపీ కొట్టి, కిసాన్ సమ్మన్ యోజన ద్వార ఇస్తున్నారు. నాందేడ్ నుండి సర్పంచులు వచ్చి మమ్మల్ని తెలంగాణలో కలపాలని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి వినతి పత్రం అందజేశారని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఇదిలావుంటే కామారెడ్డి జిల్లాలో మంత్రి హరీష్ రావుకు నిరసన సెగ తగిలింది. నిరుద్యోగ భృతి చెల్లించాలంటూ బీజేపీ యువ మోర్చా నాయకులు పిట్లం మండలంలో ఆందోళన చేపట్టారు. మంత్రి హరీష్ రావు గో బ్యాక్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. హరీష్ రావును అడ్డుకునేందుకు బీజేపీ యువమోర్చా నేతలు ప్రయత్నించారు. కాన్వాయ్ ఎదుట ఆందోళనకు దిగారు. దీంతో నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో కాసేపు అక్కడ ఉద్రిక్తత ఏర్పడింది.

# జి-20 లోగోలో కమలం గుర్తు ఎలా వాడుతారు?




(రెండవ పేజీ తరువాయి) కమిషన్ నిబంధనల ప్రకారం, ఓటింగ్ రోజున రోడ్‌షోలకి ఎవరికీ అనుమతి లేదు. కాదని ఎవరైనా ప్రచార కార్యక్రమాలు చేస్తే వాళ్లకి ఎన్నికల ఉల్లంఘన చట్టం ప్రకారం శిక్ష పడుతుంది. కానీ, గుజరాత్‌లోమాత్రం ప్రధాని మోడీ, ఆయన పార్టీ వీవీఐపీలు, కార్యకర్తలు ఏదైనా చేయొచ్చు. మీటింగ్స్ పెట్టుకోవచ్చు. రోడ్డు షోలు జరుపుకోవచ్చు. ఈసీఐ వాళ్లను క్షమిస్తుంది‘ అని ఆరోపించారు. జీ20 సమ్మిట్, లోగో వివాదంపై స్పందిస్తూ... ఇది రాజకీయ లబ్ధికోసం ప్రధానమంత్రితో జరిగే మీటింగ్స్ కావని గుర్తుచేశారు. కమలం పువ్వు జాతీయ పుష్పం అయినప్పటికీ, అది రాజకీయ పార్టీ లోగో కూడా. కాబట్టి కమలం పువ్వు గుర్తును జీ20 లోగోగా ఉపయోగించకూడదని అభ్యంతరం వ్యక్తం చేశారు. కమలం పువ్వుకి బదులు ఇంకా చాలా ఆప్షన్స్ ఉన్నాయి. వాటిని ఎంపిక చేయొచ్చని సూచించారు. జీ20 లోగోకు కమలం పువ్వు గుర్తును ఉంచడంపై దేశంలోని చాలా పార్టీలు విమర్శిస్తున్నాయి.

## కవితకు స్పెషల్ ట్రీట్‌మెంట్‌లో ఆంతర్యం

(మొదటి పేజీ తరువాయి) పోరాటం చేస్తోందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రం, కేంద్రం ఇద్దరూ దొంగలేనని, ఇద్దరి మధ్య రైతులు నలిగిపోతున్నారని ఆరోపించారు. రుణమాఫీ వడ్డీ చెల్లింపుకే పోతుందన్న ఆయన... రుణ మాఫీ పథకం కాదు వడ్డీ మాఫీ పథకమని విమర్శించారు. 4 ఏళ్లు గడుస్తున్నా రూ.1లక్ష రుణ మాఫీ కాలేదని విరుచుకుపడ్డారు. కేవలం రూ.30 వేలు మాత్రమే మాఫీ చేశారని తెలిపారు. కొండ నాలుకకు మందు వేస్తే ఉన్ననాలుక ఊడిపోయింద న్నట్లుగా ధరణీతో సమస్య మరింత పెరిగిందని చెప్పారు. క్వింటాల్ కి 5 కిలోలు కోత విధిస్తున్నారని, తెలంగాణ ఏర్పడినప్పటి నుండి ఇదే కొనసాగుతోందన్నారు. అధికారుల యంత్రాంగం చేతిలో ఉన్నా అరికట్టలేకపోవడం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. వడ్డీ చెల్లిస్తేగానీ కొత్త రుణం ఇవ్వడం లేదన్న జీవన్ రెడ్డి... ఎస్సారెస్పీ కాలువకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేయాలని కోరారు. రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని, ఉమ్మడి రాష్ట్రంలో అమలు చేసిన రాయితీలన్నీ అమలు చేయాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. ధరణి వెబ్ సైట్ తో రైతుల భూ సమస్యలు ఎక్కువ అయ్యాయన్న ఆయన... అక్షాంశ, రేఖాంశల ఆధారంగా హద్దులు నిర్ణయించేందుకు కేంద్ర ప్రభుత్వం తొలి విడతగా రాష్ట్రానికి రూ.120 కోట్లు నిధులు ఇచ్చిందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వ పరంగా చేపడుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం చక్కెర ఫ్యాక్టరీని మూసివేసిందని తెలిపారు. ముఖ్యమంత్రికి చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ముందుగా 51 శాతం వాటా తేల్చాలన్న జీవన్ రెడ్డి... చక్కెర ఫ్యాక్టరీ ఎలా నడిపించాలో చెప్తానన్నారు. 2018లో సూరమ్మ ప్రాజెక్ట్ కు మంత్రి హరీష్ రావు శంకుస్థాపన చేశారు, టెండర్ అయింది కానీ కొత్తది కట్టలేదని, ఉన్నది తెగిపోయిందని జీవన్ రెడ్డి ఆరోపించారు.

# లిక్కర్ స్కామ్ ఛార్జిషీటులో నా పేరు లేదు



(రెండవ పేజీ తరువాయి) లో ఉన్న ఎఫ్ఐఆర్‌లో ప్రస్తావించిన నిందితుల జాబితాను తాను క్షుణ్ణంగా పరిశీలించానని, దానిలో తన పేరు లేదన్నారు. తాను చట్టాన్ని గౌరవించే వ్యక్తినని, దర్యాప్తునకు సహకరిస్తానని కవిత చెప్పారు. పైన పేర్కొన్న తేదీల్లో ఒక రోజు విచారణకు హాజరవుతానని లేఖలో తెలిపారు. నిజానికి సీబీఐ నోటీసులు జారీ చేయగానే.. డిసెంబరు 6న విచారణకు అందుబాటులో ఉంటానని కవిత చెప్పారు. అయితే ఒకరోజు తర్వాత కేసులో క్లారిఫికేషన్ కోసం సీబీఐ ఇచ్చిన నోటీసులపై టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రతిస్పందించారు. సీబీఐకి కేంద్ర హోంశాఖ చేసిన ఫిర్యాదు కాపీతో పాటు దాని ఆధారంగా నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీని తనకు అందించాలని కోరారు. కవిత అభ్యర్థనపై స్పందించిన సీబీఐ అధికారులు ఈ -మెయిల్ ద్వారా సమాధానం ఇచ్చారు. ఎఫ్ఐఆర్ కాపీ వెబ్ సైట్ లో అందుబాటులో ఉందని అన్నారు. ఈ సమాచారం ప్రకారం సీబీఐ వెబ్ సైట్ లో ఉన్న ఎఫ్ఐఆర్ ను చెక్ చేసుకున్న కవిత.. అందులో తన పేరు లేదంటూ తాజాగా సోమవారం లేఖను విడుదల చేశారు. ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు సంబంధించిన కేసులో సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో తన పేరు ఎక్కడా లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ’సీబీఐ తన వెబ్‌సైట్‌లో పొందుపరిచిన ఎఫ్ఐఆర్‌ను క్షుణ్ణంగా పరిశీలించాను. అందులో పేర్కొని ఉన్న నిందితుల జాబితాను చూశాను. దాంట్లో నా పేరు ఎక్కడా లేదు’ అని తెలిపారు. ఈ కేసులో వివరణ కోసమే సీబీఐ ఇచ్చిన నోటీసులపై కవిత ప్రతిస్పందిస్తూ.. సీబీఐకి కేంద్ర హోం శాఖ చేసిన ఫిర్యాదు కాపీతో పాటు దాని ఆధారంగా నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీని తనకు అందించాలని కోరుతూ సీబీఐకి లేఖ రాసిన విషయం విదితమే. దానికి స్పందించిన సీబీఐ అధికారులు ఈ-మెయిల్ ద్వారా సమాధానం ఇస్తూ ఎఫ్ఐఆర్ కాపీ వెబ్‌సైట్‌లో ఉందని తెలిపారు. దాం తో తాను ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న నిందితుల పేర్లతో సహా అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించానని, కానీ అందులో తన పేరు ఎక్కడా లేదని కవిత సోమవారం ఉదయం సీబీఐ అధికారికి లేఖ రాశారు. ముందే ఖరారైన కార్యక్రమాలతో ఈ నెల 6వ తాను సీబీఐ అధికారులను కలుసుకోలేనని సమాచారం ఇచ్చారు. ఈ నెల 11, 12, 14, 15వ తేదీల్లో మీకు అనువైన ఏదైనా ఒక రోజు హైదరాబాద్‌లోని తన నివాసంలో సమావేశం కావడానికి అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. త్వరగా తేదీని ఖరారు చేయాలని పేర్కొన్నారు. తాను చట్టాన్ని గౌరవించే వ్యక్తినని, దర్యాప్తునకు సహకరిస్తానని కవిత చెప్పారు. దర్యాప్తునకు సహకరించడానికి పైన పేర్కొన్న తేదీల్లో ఒక రోజు సమావేశం అవుతానని లేఖలో చెప్పారు.

## వికలాంగ సంక్షేమంలో తెలంగాణ ముందు

### మంత్రి హరీష్ రావు వెల్లడి



**సిద్ధిపేట, డిసెంబర్ 5 (సమ సమాజం):** దేశంలోనే వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఉత్తమ రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వాన్ని గుర్తించి కేంద్రం అవార్డుతో కితాబిచ్చిందని రాష్ట్ర మంత్రి హరీశ్ రావు తెలిపారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో వికలాంగులకు వెయ్యికి మించి ఫించన్లు ఇవ్వడం లేదని, కేవలం తెలంగాణ ప్రభుత్వమే ఒక్కో వికలాంగుడికి రూ.3016 చొప్పున అందిస్తున్నదని మంత్రి హరీశ్ రావు వెల్లడించారు. జిల్లా కేంద్రమైన సిద్ధిపేట కొండా భూదేవి గా÷-డ్గ÷న్స్ లో సోమవారం ఉదయం మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుక ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దివ్యాంగులలో సామర్థ్యం చూడాలని, పనితనం చూడాలని వారిని చిన్నచూపు చూడొద్దని ఆశాభావం వ్యక్తం చేశారు. దివ్యాంగులు ఆత్మ గౌరవంతో బతకాలని రాష్ట్రంలోని 5 లక్షల 69వేల 792 మందికి ప్రతీ నెలా 1700 కోట్లు పింఛను కోసం నిధులు విడుదల చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. వికలాంగుల సంక్షేమం కోసం అన్నీ రంగాలలో 5 శాతం రిజర్వేషన్, ఉద్యోగాలకు 4 శాతం, విద్యలో 3 నుంచి 4 శాతం పెంపుపై తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి వెల్లడించారు. దేశంలోనే కల్యాణ లక్ష్మీతో పాటు దివ్యాంగుల కోటా కలుపుకుని దివ్యాంగుడి పెళ్లికి రూ.2.25 లక్షల అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వానిదేనని ధీమాగా హరీశ్ రావు చెప్పారు. దివ్యాంగులు ఉపాధి అవకాశాలు, నైపుణ్య శిక్షణ, వికలాంగుల భవన్ కోరిన మేరకు మంజూరు చేయిస్తానని మంత్రి మాట ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా 14,500 మంది దివ్యాంగులను గుర్తించినట్లు, 6615 మందికి సదరం సర్టిఫికేట్ అందజేస్తున్నట్లు, అలాగే సిద్ధిపేట జిల్లా వికలాంగుల సంక్షేమం కోసం రూ.1కోటి రూపాయలు కేటాయించనున్నట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ రోజాశర్మ, జిల్లా అడిషనల్ కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, రాష్ట్ర వికలాంగుల శాఖ డైరెక్టర్ శైలజ, స్త్రీ, శిశు సంక్షేమ, దివ్యాంగుల శాఖ జిల్లా అధికారి రాంగోపాల్ రెడ్డి, డీఆర్డీఏ పీడీ గోపాల్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యుడు పాల సాయిరాం, మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజిత-వేణుగోపాల్ రెడ్డి, వికలాంగుల రాష్ట్ర, జిల్లా బాధ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ధర్నాలు



(మొదటి పేజీ తరువాయి) ఆగ్రహం వ్యక్తం చేశారు. బారికేడ్లను దాటి కలెక్టరేట్ లోకి వెళేందుకు యత్నించారు. పోలీసులు, నిరసనకారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. రణి పోర్టల్ రద్దు చేయాలని కాంగ్రెస్ శ్రేణులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయాలని.. ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అంటున్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కలెక్టరేట్?లోకి వెళ్తేందుకు యత్నించడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. రోవైపు హన్మకొండ జిల్లా ఏకశిలా పార్క్, బాలసముద్రం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ధర్నా చేస్తున్నారు. రైతు, వ్యవసాయ భూమి సమస్యలపై ధర్నాకు దిగారు. ఈ నిరసనలో ÷ల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎంపి రాజయ్ పాల్గొన్నారు.

# ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి



**వరంగల్, డిసెంబర్ 5 (సమ సమాజం):** పర్వతగిరి శివాలయంలో ధ్వజారోహణ కార్యక్రమం కనుల పండువలా సాగింది. కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి పనుల పురోగతిని పర్యవేక్షించారు. దాదాపు 850 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ శివాలయం కోసం ఇప్పటికే రూ.5కోట్లకుపైగా ఖర్చు చేసి ఆలయాన్ని నిర్మించారు. రూ.70లక్షలు దేవాదాయశాఖ నుంచి నిధులు మంజూరు కావడంతో భక్తులకు వసతి సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. 023 జనవరి 26న పర్వాతల గుడి శివాలయానికి ప్రారంభోత్సవం చేయనుండగా.. సోమవారం ధ్వజస్తంభ ఆరోహణ చేశారు. అప్పటిలోగా గుట్ట మీద ఆలయానికి కావాల్సిన విద్యుత్, మంచినీటి వసతి, రవాణా, భక్తుల సదుపాయాల ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త క్లలెడ రామ్మోహన్ రావు మంత్రికి వివరించారు. శివాలయం చుట్టుపక్కల ఉన్న దాదాపు 200 గ్రామాల ఆలయ ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. శివాలయానికి వచ్చే భక్తులు వాహనాలను నిలిపేందుకు విశాలమైన పార్కింగ్ సదుపాయం కల్పించనున్నట్లు ధర్మకర్త వివరించారు.

## రాజకీయాలుచేయడం కాదు..సమస్యలపై మాట్లాడాలి



విభజన సమస్యలపై కేంద్రాన్ని, ఎపిని నిలదీయాలి ● షర్మిలకు ఎమ్మెల్యేపెద్ది సుదర్శన్ రెడ్డి బహిరంగ లేఖ

**వరంగల్, డిసెంబర్ 5 (సమ సమాజం):** రాజకీయ పార్టీ పెట్టుకుని తిరుగుతున్న షర్మిల విభజన సమస్యలపై కేంద్రాన్ని నిలదీయాలని టీఆర్ఎస్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కు బహిరంగ లేఖ రాశారు. అందులో ఆమెకు కొన్ని ప్రశ్నలు సంధించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పుడు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పొందుపరిచిన విభజన హామీలలో ఇప్పటివరకు అమలుకు నోచుకొని అంశాలపై షర్మిల వైఖరి ఏంటో స్పష్టం చేయాలన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అనతికాలంలోనే కృష్ణా, గోదావరి నదులపై నిర్మించుకున్న ప్రాజెక్ట్ లపై ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి అభ్యంతరాలు తెలుపుతూ రాసిన లేఖ పట్ల షర్మిల తన వైఖరి చెప్పాలన్నారు. ముంపు పేరుతో పోలవరం ఏడు మండలాలు ఏపీలో కలుపుకోవడంతో పాటు పీలేరు జలవిద్యుత్ కేంద్రం విషయంలో కేంద్రం, ఆం÷-రప్రదేశ్ ప్రభుత్వం ఒక్కటై తెలంగాణను మోసం చేసాయని.. దీనిపై షర్మిల వైఖరి తెలియజేయాలని ప్రశ్నించారు. కేంద్ర జలశక్తి మంత్రి తెలంగాణ రైతుల కోసం నిర్మిస్తున్న ప్రాజెక్టులపై ఆంక్షలు విధించారు. దానికి ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి లేఖకు స్పందిస్తూ ఆంక్షలు విధించారని.. ఇటీవల షర్మిలకు మద్దతు ప్రకటించిన బండి సంజయ్ కూడా లేఖ రాసారు. ఈ ఇద్దరి లేఖల పట్ల తెలంగాణకు చేస్తున్న అన్యాయం పట్ల షర్మిల వైఖరి తెలియజేయాలన్నారు. ఆంక్షలతో వరంగల్, ఖమ్మం జిల్లాలతో పాటు దేవాదుల, కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టులపై తీవ్ర ప్రభావం చూపిందన్నారు. ఏపీ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశ్యంతో అనేక పథకాల గ్రాంట్లకు కేటాయించవలసిన 40 వేల కోట్ల రూపాయల కోత విధించిందని దీనిపై సరైన సమాధానం చెప్పాలన్నారు. విద్యుత్ సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం విద్యుత్ పంపిణీ సంస్థలను బ్లాక్ మెయిల్ చేస్తే ఆ బ్లాక్ మెయిల్ కు తలొగ్గి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మోటర్లకు మీటర్లు బిగించలేదా ?దాన్ని సమర్థిస్తున్నారా..? వ్యతిరేకిస్తున్నారా...? అని ప్రశ్నించారు. తన ప్రాణం ఉన్నంత వరకు రైతుల మోటర్లకు మీటర్లు పెట్టమని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు. రైతుల పక్షాన నిలబడిన నేతను విమర్శిస్తూ.. రైతులకు అన్యాయం చేసేందుకు సిద్ధమైన వారిపై విమర్శలు చేయకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో స్పష్టం చేయాలన్నారు. ఏపీ, తెలంగాణ మధ్య పెండింగ్ లో ఉన్న సమస్యలు.. రెండు రాష్ట్రాల వాటాలపై కొర్రీలు పెడుతుంటే ఏపీ ప్రభుత్వాన్ని నిలదీయగలరా? అని పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రశ్నించారు.

# గుజరాత్‌లో ఓటేసిన ప్రధాని మోడీ



(మొదటి పేజీ తరువాయి) మోడీ రాజ్‌భవన్ నుంచి ఓటింగ్ కేంద్రానికి బయలుదేరారు. పాఠశాలకు వెళ్లే దారిలో.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ వెళ్తున్న సమయంలో ప్రజలకు ప్రధాని మోదీ అభివాదం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పోలింగ్ బూత్ వద్ద క్యూలో నిలబడి నంబర్ వచ్చిన తర్వాత ఓటు వేశారు. ఓటు వేసిన అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పండుగను గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. దేశ ప్రజలకు ధన్యవాదాలు చెప్పాలనుకుంటున్నాను. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించినందుకు ఎన్నికల సంఘాన్ని కూడా అభినందిస్తున్నాను. ముందుగా ప్రజలు అధిక సంఖ్యలో ఓటు వేయాలని కోరారు. రెండో దశకు పెద్ద సంఖ్యలో ఓటు వేయాలని గుజరాత్ ప్రజలను, ముఖ్యంగా మహిళలు, యువతను నేను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి ఓటు వేయాలని మోడీ కోరారు. ఆయనతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా అహ్మదాబాద్‌లో ఓటు వేసారు.

### మెట్లబావిని పునరుద్ధరణ అద్భుతం



(మొదటి పేజీ తరువాయి) శ్రమించి ఈ మెట్ల బావిని బాగు చేశారని..అన్ని శాఖల సమన్వయంతో ఈ అద్భుతం సాధ్యమైందన్నారు. గరంలో మరో 43 పాత బావులు ఉన్నాయని..వాటిని కుడా పునరుద్ధరించాలని మంత్రి కేటీఆర్ సూచించారు. మెట్లబావి నుంచి 3900 మెట్రిక్ టన్నుల చెత్త బయటికి తీశామన్నారు. 863 ట్రిప్ లు ద్వారా చెత్తను తరలించామని తెలిపారు. 10 కోట్ల రూపాయలు దీనికి ఖర్చైందన్నారు.స్టానికులు ఈ మెట్ల బావిని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మెట్ల బావిని ప్రభుత్వం అద్భుతంగా తీర్చిదిద్దిందని, స్థానికులు అందరూ దాన్ని కాపాడుకోవాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచించారు. రాబోయే రోజుల్లో మెట్ల బావి అంతర్జాతీయ టూరిజం స్పాట్ గా మారుతుందని తెలిపారు. అన్ని రంగాల్లో హైదరాబాద్ ను డెవలప్ చేస్తున్నాం..కేటీఆర్ నాయకత్వంలో అన్ని విధాలుగా డెవలప్మెంట్ జరుగుతున్నాయని అన్నారు. స్టెప్ వెల్ ను పునరుద్ధరణ అవ్వడంతో గ్రౌండ్ వాటర్ పెరుగుతుందన్నారు. పొద్దున లేస్తే కార్మికులకు దండలు పెట్టాలి అని ముఖ్య మంత్రి చెప్తారు..కార్మికుల వల్లనే ఈ మెట్ల బావి అద్భుతంగా తయ్యారైందని మంత్రి తలసాని వ్యాఖ్యనించారు.

# పదిలక్షల టన్నుల ధాన్యం అధిక సేకరణ

### మంత్రి గంగుల కమలాకర్ వెల్లడి



**హైదరాబాద్, డిసెంబర్ 5 (సమ సమాజం):** రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు సేకరణ సజావుగా కొనసాగుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. మినిస్టర్ క్వార్టర్స్‌లో పౌర సరఫరాల కమిషనర్, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత సంవత్సరం కన్నా ఇదే రోజుకి 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అధికంగా సేకరించామన్నారు.గత నవంబర్ నెలలో 25.84 మెట్రిక్ టన్నులు సేకరిస్తే, 6734 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 38.06 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామన్నారు. ప్రైవేట్లో సైతం ఎంఎస్పీ కన్నా అధికంగా దర రావడం శుభ పరిణామమన్నారు. డిసెంబర్‌లో ధాన్యం సేకరణ వేగవంతంగా జరుగుతుందని, ప్రభుత్వం అందుకు సంబందించి అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఇప్పటి వరకు రూ. 7837 కోట్లకు గాను రైతులకు రూ. 4780 కోట్లు చెల్లించామన్నారు. ఈ సీజన్‌లో 9.52 లక్షల గన్నీలు వాడగా 9.16లక్షల గన్నీలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇప్పటికే 729 కేంద్రాల్లో ధాన్యం సేకరణ పక్రియ పూర్ఖై మూసేసామన్నారు,ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ కమిషనర్ వి.అనిల్ కుమార్, డిప్యూటీ కమిషనర్ రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.




# చలన చిత్రం



## ఎన్టీర్ సినిమాలకు గ్యాప్

ఎక్కడ తేడా జరిగిందో తెలియదు కానీ అనూహ్యంగా ఆ కథ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ వద్దకు వెళ్లింది. కొన్ని రకాల మార్పులతో ఆ కథని చరణ్‌తో తీసేందుకు ఆ దర్శకుడు రెడీ అయ్యాడు. ఎన్టీఆర్ 30వ సినిమా విషయంలో చోటు చేసుకున జాప్యం గురించి చెప్పాల్సిన పనిలేదు. ఆర్ఆర్ఆర్ రిలీజ్ అయిన కొన్నినెలలు గడుస్తున్నా ఇంకా కొరటాల చిత్రాన్ని సెట్స్ కి తీసుకెళ్లలేదు. ఎప్పుడు వెళ్తారో కూడా తెలియని పరిస్థితి. అటు ప్రశాంత్ నీల్ తో చేయాల్సిన పాన్ ఇండియా ప్రాజెక్ట్ కూడా అంతకంతకు ఆలస్యం అయ్యే అవకాశం కనిపిస్తుంది. ప్రస్తుతం ప్రశాంత్– ప్రభాస్ హీరోగా 'సలార్' తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడీ చిత్రాన్ని రెండు భాగాలుగా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఒక భాగంలో కథని చెప్పడం వీలు కాకపోవడంతో రెండు భాగాలుగా రెడీ చేస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో త్రివిక్రమ్ ఎన్టీఆర్ తో ఓ భారీ పాన్ ఇండియా సినిమాని సెట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారుట. ఓ పెద్ద నిర్మాణ సంస్థలో ఈ చిత్రాన్ని తెరకెక్కించాలన్నది ఆలోచన. ఈ నేపథ్యంలో తారక్ సైతం గందరగోళానికి గురవుతు న్నాడుట. తాను ఒకటనుకుంటే మరొకటి జరుగుతుందని తల పట్టుంకుటున్నాడుట. అన్ని తన చేతుల్లోనే ఉన్నట్లు అనిపించినా తీరా ఆ సన్నివేశం వచ్చే సరికి ఏం జరుగుతుందో కూడా తెలియని పరిస్థితి ఎదురవుతుందంటున్నారు. ఇదంతా తారక్ పై మానసింకగానూ ఒత్తిడికి గురి చేస్తుందని ప్రచారం సాగుతోంది.

## మరో సినిమాకు పవన్ రెడీ




టాలీవుడ్‌లోని స్టార్ హీరోల్లో పవర్ స్టార్ పవన్‌కల్యాణ్ కి యూత్‌లో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. పవర్ స్టార్ నుంచి సినిమా వస్తుందంటే అభిమానులందరు ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. పవన్ ప్రస్తుతం 'హరిహర వీరమల్లు' లో నటిస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ పూర్తి కాకుండానే పవన్ నెక్ట్స్ ప్రాజెక్టు ఫిక్స్ అయింది. ఈ చిత్రానికి యంగ్ డైరెక్టర్ సుజిత్ దర్శకత్వం వహించనున్నాడు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించనుంది. సినిమాకు సంబంధించిన ప్రకటన చేస్తూ మేకర్స్ ఓ పోస్టర్‌ను అభిమానులతో పంచుకున్నారు. పోస్టర్‌లో అనేక విషయాలు దాగి ఉన్నాయని వాటిని వెతికి పట్టుకుని షేర్ చేయండని తెలిపారు. దీంతో పవర్‌స్టార్ అభిమానులందరూ ఆ పోస్టర్‌లో దాగి ఉన్న విశేషాలను డీ కోడ్ చేసి షేర్ చేస్తున్నారు. పోస్టర్‌పై ఓజీ అంటే ఒరిజినల్ గ్యాంగ్ స్టర్ అని అర్థం. జపనీస్ భాషలో రాశారు. పవన్ కల్యాణ్ నీడలో గన్ కనిపిస్తుంది. పవర్ స్టార్ ఓ సర్కిల్ ముందు నిల్చుంటాడు. అది జపాన్ జెండా. జపాన్‌లోని బుద్ధుడి విగ్రహానికి పోస్టర్‌లో స్థానమిచ్చారు. ఇండియాలోని గేట్ ఆఫ్ వే ఇండియా కూడా పోస్టర్‌పై కనిపించింది. పోస్టర్‌లోని హింట్స్ ఆధారంగా పవన్ ఈ సినిమాలో గ్యాంగ్ స్టర్ పాత్రను పోషించనున్నట్టు తెలుస్తోంది. జపాన్, ముంబయి నేపథ్యంలో కథ కొనసాగనుంది. ఈ సినిమా కోసం దాదాపుగా రూ.100కోట్ల బ్జడెట్‌ను వెచ్చించనున్నారని ఫిల్మ్ నగర్ వర్గాలు తెలుపుతున్నాయి. ఈ సినిమా డైరెక్టర్ పవన్‌కల్యాణ్‌కు వీరాభిమాని అన్న సంగతి తెలిసిందే. అందువల్ల పవన్ అభిమానులు కోరుకునే అంశాలన్నింటికి సుజిత్ చోటివ్వబోతున్నాడని టాక్. ఇక పవర్ స్టార్ మరో సినిమా 'భవదీయుడు భగత్ సింగ్' కి కూడా ముహుర్తం ఫిక్సయినట్టు సమాచారం అందుతుంది. డిసెంబర్ 14లోపు చిత్రం పూజా కార్యక్రమాలు జరుపుకొనే అవకాశం ఉందని రూమర్స్ హల్‌చల్ చేస్తున్నాయి.

## మలైకాతో కన్నీళ్లు పెట్టించారా ?




బాలీవుడ్ హాట్ బ్యూటీ మలైకా అరోరా తాజా షో 'మూవింగ్ ఇన్ విత్ మలైకా' ఎపిసోడ్లు డిస్నీ హాట్స్టార్ స్ట్రీమింగ్ కి రెడీ అవుతోంది. తాజాగా ఆ షోకి సంబంధించిన ప్రోమో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఆ ప్రోమో చూస్తుంటే మలైకా గురించి చాలా వ్యక్తిగత విషయాలే పంచుకున్ను తెలుస్తోంది. అంతేనా సోషల్ మీడియాలో ఆకతాయిల కారణంగా మలైకా ఎంతగా మానసిక క్షోభుకు గురైంది అన్న విషయాన్ని సైతం కన్నీటి రూపంలో బయట పెట్టింది. కన్నీరు మున్నీరవుతోన్న మలైకాని..ఫరాఖాన్ హత్తుకుని ఓదార్చడం ప్రోమోలో సంచలనం రేపుతోంది. ఓ సారి ప్రోమోలోకి వెళ్తే.. ముందుగా మలైకా తనదైన మార్క్ హాట్ బికినీతో ఎంట్రీ అదరగొట్టింది. మలైకా ఎప్పడొచ్చినా అక్కడ మెరుపులు తధ్యం అనిపిచింది. ఇంతలో క్లోజ్ ఫ్రెండ్స్.. కరీనా కపూర్.. ఫరా ఖాన్ మరియు ఇతరుల మలైకా గురించి తమ అభిప్రాయాల్ని చెప్పకొచ్చారు. మలైకా కమిట్ మెంట్..డెడికేషన్ ఎలా ఉంటుంది వంటి వాటిపై స్పందించారు. ఇదే ప్రోమోలో మలైకా తన వ్యక్తిగత జీవితం గురించి వ్యాఖ్యలు చేసింది. 'నేను ముందుకు వెళ్ళాను. నా మాజీ కూడా వెళ్లాడు. కాబట్టి మీరు (ప్రజలు) కూడా ముందుకు సాగాలి' కోరుకుంటున్నా అంది. మధ్యలో కొన్ని రూడ్ వర్డింగ్ సైతం వాడింది. మధ్య వేలి చూపించి ఎప్పి పట్టించుకోవడం లేదని సూచిస్తుంది. 'బాలీవుడ్ వైవ్స్' విషయంలో జరిగినట్లుగానే ఈ రకమైన రివీల్మెంట్లు ఎక్కువగా ఉంటాయంది. మొత్తానికి మలైకా షో వేదికగా చెలరేగినట్లే కనిపిస్తుంది. ఫుల్ ఎపిసోడ్లో వృత్తి..వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఫరాకాన్తో చాలా విషయాలు పంచుకుని ఉంటుందని అభిమానులు గెస్ చేస్తున్నారు. అసభ్య పదజాలానికి అవకాశం ఉంటుందని..వాటికి బీఫ్ తప్పదని అంచనా వేస్తున్నారు. ఇటీవలే మలైకా పెళ్లి కాకుండానే తల్లి అయిందని సోషల్ మీడియా కథనాలు వెడెక్కించిన సంగతి తెలిసిందే. అర్జున్ కపూర్ తో కొన్నాళ్లగా రిలేషన్ షిప్ లో ఉంటోన్న కారణంగా కథనాలకు ఛాన్స్ దొరికింది. అయితే వీటిపై వెంటనే వివరణ ఇవ్వడం జరిగింది. మలైకా గర్భవతి అని వచ్చిన కథనాలపై ఆమె కుటుంబ సభ్యులు సహా అర్జున్ కపూర్ వివరణ ఇచ్చారు. అయితే ఇద్దరు పెళ్లి చేసుకుంటున్నారా? లేదా? అన్న దానిపై మాత్రం స్పందించలేదు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8897334003 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in